సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
90324 97123
నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

జ్ఞానాపురం యూపీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో



ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు సోమవారం జ్ఞానాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(యూపీహెచ్‌సీ) సందర్శించి, వైద్య సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీల సంఖ్య ఇంకా పెంచాలని, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. మందులు, వ్యాక్సిన్ నిల్వ చేయడానికి ఫ్రిడ్జ్‌ను ఉపయోగించాలని, టెంపరేచర్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని చెప్పారు. అనంతరం ఆస్పత్రిలోని ఫార్మసీ యూనిట్‌లో మందులు, బ్యాచ్ నంబర్లను డీఎంహెచ్‌వో పరిశీలించి, ఎక్స్‌పైర్ తేదీలను నమోదు చేసుకోవాలన్నారు. స్టోర్స్ బుక్, రిపోర్ట్స్, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. దీని మీద సరైన సూపర్‌వైజింగ్ చేయాలని వైద్యాధికారి, పర్యవేక్షణ అధికారులను డీఎంహెచ్‌వో ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలాజీ, ఎపిడిమిక్ సెల్, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వాసుపల్లి పరామర్శ



కిశోర్‌ను పరామర్శిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

జగదాంబ: జీవీఎంసీ 39వ వార్డు సీహార్స్ జంక్షన్‌లో నివసిస్తున్న కిశోర్ అనే యువకుడి కుటుంబాన్ని సోమవారం వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ పరామర్శించారు. 39వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగవేణి కుమారుడు కిశోర్ ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయిన విషయం తెలుసుకున్న వాసుపల్లి వెంటనే ప్రచారం మధ్యలో బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం తన కుటుంబంగా భావిస్తున్నానని, ఇందులో ఎవరికి ఏకష్టం వచ్చినా బాధ్యత తీసుకుంటున్నానన్నారు. కిశోర్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మళ్లీ మనందరం జగనన్న ముఖ్యమంత్రిని చేసుకుని సంక్షేమ పథకాలు పొందుదామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, ముజీబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్‌షిప్ కప్ విజేత డాల్ఫిన్ డ్యాన్స్



విజేతలకు ట్రోఫీ అందిస్తున్న ప్రముఖులు

డాబాగార్డెన్స్: ఫ్రెండ్‌షిప్ కోసం మూడు రోజులుగా విశాఖ రైల్వే గ్రౌండ్స్‌లో నిర్వహించిన విశాఖ కళాకారుల క్రికెట్ టోర్నమెంట్‌లో క్యాలు జనార్దన్ కెప్టెన్సీలోని డాల్ఫిన్ డ్యాన్స్ జట్టు విజేతగా రెండోసారి ట్రోఫీ గెలుచుకుంది. రన్నరప్‌గా అజ్గర్ ఆలీ కెప్టెన్సీలో సింహగిరి 11 నిలిచింది. మహిళా కళాకారిణులకు నిర్వహించిన మ్యాచ్‌లో శివజ్యోతి టీమ్ సంధ్యా ప్రియదర్శినీ టీమ్‌పై విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకుంది. అనంతరం ఉపకార్ గ్రూప్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ వీవీ రమణమూర్తి చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీలు అందజేశారు. కళాకారుల ఐక్యత, అభివృద్ధికి సత్సంకల్పంతో హైదరాబాద్, విశాఖకు చెందిన సినీ టీవీ రంగస్థల కళాకారులతో టోర్నమెంట్‌ను నిర్వహించిన సర్గీత్ క్రియేషన్స్ అధినేత గణేష్, శ్రీవిష్ణు స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ యాద కుమార్‌ను అభినందించారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ సౌత్
7997958342, 9912440606



లక్ష్మీ టాకీస్ వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మి, వాసుపల్లి గణేష్‌కుమార్



మహిళతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి



ప్రచారంలో ముందుకు సాగుతున్న బొత్స ఝాన్సీలక్ష్మి, వాసుపల్లి గణేష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రాష్ట్రంలో ఐదేళ్లుగా సుపరిపాలన

- మరో 20 ఏళ్లు జగనే ముఖ్యమంత్రి
- చంద్రబాబు కుటిల రాజకీయాలకు మోసపోవద్దు
- పింఛన్‌దారుల ఉసురు బాబుకు తగులుతుంది
- వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స ఝాన్సీలక్ష్మి, వాసుపల్లి గణేష్‌కుమార్



ప్రచారంలో ముస్లిం, మత్స్యకార నాయకులతో బొత్స ఝాన్సీలక్ష్మి, వాసుపల్లి గణేష్‌కుమార్



ర్యాలీలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు

జగదాంబ : రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఐదేళ్లుగా సుపరిపాలన కొనసాగుతోందని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. మరో 20 ఏళ్లపాటు జగనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధి జీవీఎంసీ 39వ వార్డులో వైఎస్సార్‌సీపీ ప్రచారం సోమవారం హోరెత్తింది. వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం అధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స ఝాన్సీలక్ష్మి, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎన్నికల పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ కలిసి లక్ష్మీ టాకీస్ నుంచి వన్‌టౌన్ పాతపోస్టాఫీసు వరకు... అక్కడి నుంచి మౌలాలి పంజా, చిలకపేట మీదగా రామకృష్ణ వీధి, పోర్టు నాలుగు చిలకలు కూడలి వరకు రోడ్‌షో, ఇంటింటా ప్రచారం భారీ జనసందోహం మధ్య చేశారు. ప్రజలు అడుగడుగునా పూలదండలు వేసి, హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ఐదేళ్లుగా సీఎం జగన్ పాలనలో పేదలకు కార్పొరేట్ స్థాయిలో విద్య, వైద్యం అందుతున్నాయన్నారు. టీడీపీ హయాంలో బీసీలు, ఎస్సీలు, మైనార్టీలు, మత్స్యకారులను చంద్రబాబు కించపరిచారని ఆరోపించారు. ఆ వర్గాలన్నింటికీ జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. బీసీ మహిళనైన తనకు ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రజల ఆశీస్సులతో గెలుపొంది జగనన్నకు బహుమతిగా అందిస్తానని, పుట్టిల్లు విశాఖ వాసులకు సేవ చేసుకుంటానన్నారు.

ధర్మయుద్ధంలో వైఎస్సార్‌సీపీదే గెలుపు

ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు కుటిల రాజకీయం తేటతెల్లమయ్యిందన్నారు. నడవలేని స్థితిలో వున్న వృద్ధులు, దివ్యాంగుల ఇంటికి సీఎం జగన్ పింఛన్ల నగదు పంపిస్తే... చంద్రబాబు వాటిని ఇంటికి పంపకుండా అడ్డుపడ్డారన్నారు. నోటి దగ్గర అన్నం వెనక్కి లాక్కున్నాడని మండిపడ్డారు. నలభై డిగ్రీల ఎండలో వృద్ధులు పింఛన్ల కోసం పడిగాపులు కాసే పరిస్థితిని బాబు తీసుకొచ్చారన్నారు. మళ్లీ రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్తున్నారని వాసుపల్లి మండిపడ్డారు. ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలన్నారు. కుటిల రాజకీయ నాయకులను, వారి కూటమిని నమ్మవద్దన్నారు. ధర్మం... అధర్మం మధ్య జరుగుతున్న యుద్ధమే ఈ ఎన్నికలని, ప్రతిపక్ష కూటమికి ఓటమి తప్పదన్నారు. పాతనగరంలో స్థానికులను పట్టిపీడిస్తున్న కాలుష్య సమస్యను పూర్తిగా తగ్గిస్తామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లి చేపలు అమ్ముకునే మత్స్యకారులకు కూలింగ్ గ్లాస్‌లు అందిస్తామని హామీ ఇచ్చారు.

పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం

జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి మాట్లాడుతూ విశాఖ ఆడపడుచు, ఉన్నత విద్యావంతురాలైన బొత్స ఝాన్సీలక్ష్మిని, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల మధ్య నిరంతరం వుండే వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించుకుందామన్నారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలు వాసుపల్లి సేవలు మరింతగా ఉపయోగించుకునే అవకాశం వచ్చిందన్నారు. అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ ఎన్నికల పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ 'వై నాట్ 175' నినాదంతో ముందుకెళ్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు.

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు జహీర్ అహ్మద్ మాట్లాడుతూ మత్స్యకారులకు అవసరమైన సదుపాయలు కల్పించి, ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాలని కోరారు. ప్రచారంలో ముజీబ్‌ఖాన్, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ షబీర బేగం, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత విశాఖ లక్ష్యం



సైకిల్‌పై జీవీఎంసీకి వస్తున్న కమిషనర్ సాయికాంత్‌వర్మ

డాబాగార్డెన్స్: వారంలో ఒక్క రోజు ప్రజా రవాణాను ఉపయోగించి విశాఖను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ కోరారు. తన బంగ్లా నుంచి సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి ఆయన సైకిల్‌పై చేరుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు వారంలో ఒక రోజు ప్రజా రవాణాను ఉపయోగిస్తున్నారన్నారు.

పార్టీలన్నీ దివ్యాంగుల సమస్యలు మేనిఫెస్టోలో చేర్చాలి

డాబాగార్డెన్స్: అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలని దివ్యాంగుల హక్కుల సంఘాలు డిమాండ్ చేశాయి. దేశంలో దాదాపు కోటి మందికి పైగా ఉన్న ఓటర్లలో 20 శాతానికి పైగా ఉన్న 21 రకాల వైకల్యం గల దివ్యాంగుల హక్కుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మేనిఫెస్టోను చేర్చాలన్నారు. డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల నెట్‌వర్క్, పూర్ణమిధం నిర్వహణలో నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిజేబుల్డ్ పీపుల్ సహకారంతో రాజకీయ క్షేత్రంలో దివ్యాంగుల పాత్రపై రెండు రోజుల సదస్సు సోమ వారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల్లో భారత దేశం గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ, వారిని రాజకీయంగా చేర్చుకోవడం ఒక సవాల్‌గా మారిందన్నారు. దివ్యాంగుల హక్కుల కోసం 15 వేల మంది దివ్యాంగుల సలహాలతో సమస్యలు రూపొందించామని, వాటిని అన్ని రాజకీయ పార్టీ లు తమ మేనిఫెస్టోలో పెట్టాలని కోరారు. పోలింగ్ బూత్‌ల వారీగా దివ్యాంగులను గుర్తించి ఓటింగ్ సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎన్‌సీపీఈడీపీ ప్రతినిధి అక్షయ్, జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి నల్గొండ శ్రీనివాసులు, ఇనుముల సతీష్, జీలకర్ర రమణ, కావ్య, పూర్ణిమ, కె.సతీష్ పాల్గొన్నారు.

పరస్పర విజయానికి సహకారం



వాసుపల్లి గణేష్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

డాబాగార్డెన్స్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉత్తర నియోజకవర్గంలోని మద్రిపాలెంలో ఉంటున్న వైఎస్సార్‌సీపీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు ఆ పార్టీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఓటు అభ్యర్థించారు. సోమవారం పార్టీ ఉత్తర నియోజకవర్గ శ్రేణులతో వాసుపల్లిని కె.కె.రాజు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉత్తరలో స్థానిక ఓటర్ల అభ్యర్థనలో సహకరించాలని ఆయనను కోరారు. దక్షిణ నియోజకవర్గంలో మీరు చేస్తున్న సేవలకు విజయఢంకా మోగడం ఖాయమన్నారు. ఉత్తర నియోజకవర్గంలో తనకు సహకారం అవసరమని కె.కె.రాజు తెలిపారు. గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఉత్తరలో తప్పకుండా కె.కె.రాజు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారన్నారు. ఉత్తర టీడీపీ ఎమ్మెల్యే కనీసం ప్రజలకు మోహం కూడా చూపించలేదన్నారు. అతి తక్కువ మెజార్టీతో గత ఎన్నికల్లో ఓడినప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయంతో ఉత్తర నియోజకవర్గంలో కె.కె.రాజు చేసిన అభివృద్ధికి ప్రజలు తప్పకుండా ఎన్నికల్లో గెలిపించుకుంటారని వాసుపల్లి పేర్కొన్నారు. కె.కె.రాజు వెంట పలువురు ఉత్తర నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

సింగిల్ మేజర్ సబ్జెక్టులపై శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మంజుల

డాబాగార్డెన్స్: కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నోడల్ రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్స్‌పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల మాట్లాడుతూ సింగిల్ మేజర్ సబ్జెక్టుల్లో భాగంగా హిస్టరీ, పొలిటికల్ సైన్స్‌కు సంబంధించి జిల్లాలోని అధ్యాపకులు శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారని చెప్పారు. అధ్యాపకులు నూతన విద్యా విధానం, పరిశోధనలు వంటి వాటికి సంబంధించి నూతన పోకడలు తెలుసుకుని వినూత్నంగా విద్యను అందించాలని, విద్యార్థుల నైపుణ్యతకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌సీ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.ఎల్.శిరీష, రీసోర్స్ పర్సన్స్ డాక్టర్ వై.రమేష్‌బాబు, బి.రాజు, వి.పల్లవి, కె.చక్రవర్తి, డాక్టర్ జి.కిరణ్‌కుమార్, ఎం.కొండలరావు, ఎ.శ్రీవాణి, జేకేసీ మెంటార్ డి.ప్రజ్ఞ జిల్లాలోని అధ్యాపకులు పాల్గొన్నారు.

పోటాపోటీగా న్యాయవాదుల ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న న్యాయవాదులు

విశాఖ లీగల్: విశాఖ న్యాయవాదుల సంఘం ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎన్నికలకు కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ప్రధాన అభ్యర్థులందరూ పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి కోర్టు ఆవరణ బయట తమ పరిధిలో ప్రచారాన్ని కొనసాగించారు. కీలకమైన అన్ని పోస్టులకు గట్టి పోటీ ఉండటంతో ఎవరికి వారు విజయం వైపు దూసుకుపోయారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రతి న్యాయవాదిని వ్యక్తిగతంగా కలిసి తమకు ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ ప్రచారం బుధవారం సాయంత్రంతో ముగుస్తుంది. ఈ నెల 4వ తేదీ గురువారం ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి ఫలితాలను ప్రకటిస్తారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి.. : ఈ నెల 4న జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల ప్రధాన అధికారి కేశప్రగడ వెంకట నరసింహమూర్తి తెలిపారు. ఇప్పటివరకు 3 వేల మంది వరకు ఓటర్లు ఓటు హక్కు కలిగి ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల సహాయ అధికారి ఎం.కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏడు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అధికారికంగా 2,866 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. పోలింగ్‌లో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

'జంగాకు ఆత్మే లేదు. . అభిమానం ఇంకెక్కడ?'

డాబాగార్డెన్స్: వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ నాయకుడిగా రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన జంగా కృష్ణమూర్తికి ఆత్మాభిమానం లేదని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి రామన్నపాత్రుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనకు ఆత్మాభిమానం ఉంది కాబట్టే వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేస్తున్నానని టీడీపీ వారితో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జంగాకు ఆత్మే లేదు.. ఇంక అభిమానం ఎక్కడుందని, పైసా ఖర్చు లేకుండా ఆయనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ చేశారని, స్వార్థ రాజకీయాల కోసం పార్టీని వీడారన్నారు. పార్టీ కోసం ఏ రోజూ మనస్ఫూర్తిగా పనిచేయలేదన్నారు. ఎమ్మెల్సీగా రాజీనామా చేసి పార్టీ మారితే అది ఆత్మాభిమానంగా కొంత వరకు నమ్మవచ్చని రామన్నపాత్రుడు అన్నారు.

పింఛన్ పంపిణీని అడ్డుకోవడం దారుణం

- వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పాకా సత్యనారాయణ

అల్లిపురం: అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులకు ప్రభుత్వం అందించే పింఛన్‌ను మాజీ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌బాబుతో కలిసి టీడీపీ, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి నిలిపివేయడం దారుణమని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పాకా సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరాదన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆలోచించి పింఛన్ అనేది ఎప్పటి నుంచో వస్తున్న ప్రభుత్వ విధానంగా గుర్తించి లబ్ధిదారులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎలక్షన్ కమిషనర్ మానవతా దృక్పథంతో ఆలోచించి అవ్వాతాతలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం



కూరగాయల వ్యాపారి వద్ద ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ తోట పద్మావతి తదితరులు



29వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న పీతల వాసు



31వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దొడ్డి బాపూ ఆనంద్

అల్లిపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స ఝాన్సీ, వాసుపల్లి గణేష్‌కుమార్‌లను గెలిపించి, తద్వారా జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొబ్బరితోట, 42వ బూత్ అధ్యక్షురాలు కారి దానయ్యమ్మ ఆధ్వర్యంలో వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో జరిగిన అభివృద్ధి, జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం గురించి వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎర్నిమాంబ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ లండా రమణ, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు లింగం శ్రీనివాస్, వార్డు ఇన్‌చార్జి అరుగుల రాజు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

డాబాగార్డెన్స్: వైఎస్సార్‌సీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ల విజయానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు పీతల వాసు సోమవారం 29వ వార్డులో ప్రచారం చేపట్టారు. రామజోగిపేట, ఆంథోనీనగర్ తదితర ప్రాంతాల్లో డోర్ టు డోర్ వెళ్లి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు వివరిస్తూ ప్రచారం సాగింది. కార్యక్రమంలో కోరాడ సురేష్, బెవర మహేష్, బుల్లెట్ రవి, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, వాకాడ రాధ, జయంతి, నడుపూరి రాజు, కనకల రాజు, తుపాకుల రమేష్, మహేశ్వరి, సింగంపల్లి తాతారావు, రామకృష్ణ, వద్దాది శివ, కోరాడ సంతోష్, సాయి, చల్లారావు, నందకిషోర్, శివ, పీతల ఉమామహేష్, చరణ్, కిలాని మురళీ, బలగా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

31వ వార్డులో విస్తృతంగా ప్రచారం

డాబాగార్డెన్స్: వైఎస్సార్‌సీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌లను గెలిపించాలంటూ 31వ వార్డులో పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. గొల్లలపాలెం, శెట్టిబలిజ సంఘం, లలితా కాలనీ, ఆర్‌టీ క్లబ్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో కొండ భవాని, పల్లా శ్రీనివాసరావు, కుమార్, వడ్ల శ్రీదేవి, శ్రీనివాస్‌తో కలిసి 209, 213, 214, 215, 235 బూత్‌లో ప్రచారం నిర్వహించారు.



ఓటు అభ్యర్థిస్తున్న అలపన కనకరెడ్డి



ప్రచారంలో కర్రి నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్, తదితరులు

జగదాంబ: ఫ్యాన్ గుర్తుకే ఓటు వేద్దాం... పింఛన్ ఇంటి వద్దే తీసుకుందామని జీవీఎంసీ 35వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి అన్నారు. సోమవారం వార్డులోని ప్రసాద్ గార్డెన్స్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇంటికే పింఛన్ నగదు పంపిస్తే... చంద్రబాబు నాయుడు అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ప్రతీ నెల ఒకటిన ఇంటికే పింఛన్ నగదు రావాలంటే సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించుకుందామన్నారు. వార్డు నాయకులు ఆదివిష్ణురెడ్డి, సుబ్రమణ్యం, రమణమ్మ పాల్గొన్నారు.

అల్లిపురం : వలంటీర్లు ఇంటి వద్దే పింఛన్ ఇవ్వకుండా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ కుట్రలు చేస్తూ పింఛన్‌దారులను ఇబ్బంది పెడుతున్నారని క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, 33వ వార్డు నాయకులు బొడ్డేటి ప్రసాద్, కణితి బ్రహ్మం, పిల్లి శివ అన్నారు. సోమవారం వేంకటేశ్వరమెట్టపై వారు ఇంటింటా ప్రచారం చేపట్టారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వాసుపల్లి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన 39వ వార్డు యువకులతో వాసుపల్లి గణేష్‌కుమార్



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో వాసుపల్లి



వైఎస్సార్‌సీపీలో చేరిన యువకులతో వాసుపల్లి గణేష్‌కుమార్

జగదాంబ: జీవీఎంసీ 39వ వార్డు పెద్ది రోడ్డు వీధి యువకులు వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ ఆశీలుమెట్టలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ కండువాలు కప్పి వాసుపల్లి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భావితరాల భవితకు జగనన్న అండగా ఉంటున్నారన్నారు. క్రీడలు, యువతను ప్రోత్సహించడంలో జగన్‌మోహన్‌రెడ్డి ముందుంటున్నారన్నారు. జగనన్న నాయకత్వంలో దక్షిణ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే వార్డులో పొట్టి శ్రీరాములు వ్యాయామ శాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సతీష్, కె.ఆనంద్, సింహాద్రి, ఎండీ సలీం, నవీన్, సీమా.రాజేష్, లోకేష్, సంతోష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం

డాబాగార్డెన్స్: అంబేడ్కర్ సాక్షిగా వాసుపల్లి గణేష్ కుమార్‌ని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ నాయకుడు పూడి మధుసూదనరావు తెలిపారు. ఆశీలుమెట్ట అశోక్‌నగర్‌లో గల వాసుపల్లి కార్యాలయంలో 36వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు మాసిపోగు రాజు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అంబేద్కరీయులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వాసుపల్లి గణేష్‌కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ నేతలు మాట్లాడుతూ మూడోసారి కూడా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. మానవతావాది, అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తూ పేదలకు ఎల్లప్పుడూ సేవ చేయడమే ధ్యేయంగా పని చేసే నాయకుడు ఈ సమాజానికి అవసరమని తెలిపారు. వద్దాది జగదీశ్వర్, బంగారి సుబ్బారావు, బంగారి అప్పారావు, టి.హరికుమార్, ఎం.వెంకటరావు, సీహెచ్ శశి శంకర్, సీహెచ్ వరప్రసాద్, శ్రీకాంత్, ఐ.శాంతకుమారి, భరణి, పద్మావతి, తదితరులు పార్టీలో చేరారు.

వైఎస్సార్‌సీపీలోకి జనసైనికులు

అల్లిపురం: జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం నుంచి 200 మంది జన సైనికులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఆశీలుమెట్ట దరి కార్యాలయంలో జేసీఎస్ మండల అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిని వాసుపల్లి గణేష్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం కోడిగుడ్ల శ్రీధర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో 41వ వార్డు నుంచి అత్యధిక మెజారిటీ అందిస్తామన్నారు. నిలకడలేని జనసేనలో భవిష్యత్ లేక వాసుపల్లి గణేష్‌కుమార్‌పై నమ్మకంతో జగనన్న అందిస్తున్న సుపరిపాలన నచ్చి భారీగా యువకులు వైఎస్సార్‌సీపీలో చేరేందుకు ముందుకొస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అఖండ మెజార్టీ తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే వాసుపల్లి సూచించారు. కార్యక్రమంలో 41వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు వేళంగిణిరావు, కుమార్, దాలిబాని మధు, చుక్క శ్యామ్‌సుందర్‌రెడ్డి, రమేష్, అరసాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.